సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 28, డిసెంబర్ 2023 పేజీలు - 8

# నేటి నుండి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమానికి విచ్చేయనున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన భాగంగా నేటి నుండి జనవరి 6వ తేదీవరకు మండలంలోని వివిధ గ్రామాలలో ఈకార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. గురువారం మండలంలోని నిదాన్‌పల్లి, బోగారం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న, ప్రజా పాలన గ్రామ సభలకు, ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరవుతున్నరని ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి ఉద్యోగులు హాజరై గ్రామ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి అన్నారు.

### కొండమల్లేపల్లిలో

# "కాపలా" కుక్కలతో భయం

- రాత్రి సమయంలో భయాందోళన - చెప్పిన పట్టించుకోని పాలకులు

- వార్డు మెంబర్ కే దిక్కులేదు, ప్రజలను ఎవరు పట్టించుకోవాలి

- వార్డు సభ్యుడు గుమ్మడవెల్లి జనార్దన్ ఆవేదన



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఎక్కడైనా ఏ గ్రామంలోనైనా ఆ గ్రామానికి కాపల పెద్ద దిక్కు గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, అధికారులు ఉంటారు కానీ ఇక్కడ నిర్లక్ష్యం అయిన పాలనతో కొండమల్లేపల్లి పట్టణంలో వీధులలో కాపలా "కుక్కలే" రాజ్యమేలుతున్నాయి. పొద్దస్తమానం కోతుల బెడద, రాత్రి సమయాలలో కుక్కల బెడద. వీధుల గుండా పిల్లలే కాదు కదా పెద్దలు తిరగాలన్న భయం, భయం... భయం గుప్పిట్లో ప్రజల ప్రాణాలు అన్న చందంగా కుక్కలు వీధులలో సైరావిహారం చేస్తున్నాయి. కొత్తవారు రాత్రి సమయాలలో ఏ వీధి గుండా పోదాం అన్న కుక్కలు పీక్కుతినే అంత భయం కలిగిస్తున్నాయి. ఈ కుక్కల బెడదను నివారించుటకు కొండమల్లేపల్లి పట్టణంలోని ఏడో వాడు సభ్యుడు గుమ్మడవెల్లి జనార్ధన్ ఇప్పటికే గ్రామ పాలకుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏదో కాహనీ చెప్తున్నారు కానీ సమస్య తీర్చుటకు ఎవరు ముందుకు రావడంలేదని వార్డ్ సభ్యులు గుమ్మడవెల్లి జనార్ధన్ బహిరంగంగానే ఆరోపించారు. పత్రికలకు ప్రకటనలు విడుదల చేస్తూ మా వార్డులో కుక్కలతో ప్రాణ హానీలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. మండలంలో ఏ ఆపద ఉన్న మాకు చెప్పండి అనే ప్రజా ప్రతి నిధులు కూడా స్పందించకపోవడం విడ్డూ రం. ఎవరైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించాలని కోరినారు.

***పంచాయతీ కార్యదర్శి వివరణ :*** కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వీరబాబును వివరణ కోరగా ఈ పిచ్చి కుక్కలను గ్రామం నుండి తొలగించుటకు వాటిని పట్టుకునే వారిని మాట్లాడుతున్నామని, నిధుల కొరత మూలంగా కొన్ని పనులు చేయలేకపోతున్నామని త్వరలో కుక్కల బెడదను, కోతుల బెడదను నివారించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఈ నెల 30న లోక్ అదాలత్

### ఇన్చార్జ్ జిల్లా జడ్జి డి.దుర్గాప్రసాద్



*నల్లగొండ జిల్లా బ్యూరో*

బుధవారం నాడు నల్లగొండ జిల్లా కోర్టులో విలేక రుల సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ కోర్టులలో రాజీ కాదగిన కేసులు అన్నింటిని పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే పోలీసులు అడ్వకేట్లకు సమాచారం అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా కుటుంబ తగాదాలు, క్రిమినల్, భూ సమస్యలు, వాహన ప్రమాదాలు, రుణాలు మొదలగు వాటికి సంబంధించిన కేసులు అన్నింటిని ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. వీలున్నంతవరకు కక్షిదారులు కోర్టు చుట్టూ తిరిగి తమ సమయాన్ని కోల్పోవడంతో పాటు ఖర్చుల రూపంలో ఆర్థిక భారం మోస్తున్నారు. దీనిని గ్రహించి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించేందుకు ఇది సరైన మార్గం అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వాహనాల పెండింగ్ చాలాన్ లపై రాయితీ కల్పిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 4 లక్షల 29 వేల 131 వాహన చలాన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. వారంతా చాలాన్‌లు చె ల్లించి రాయితీ పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జీ డివిఆర్ తేజో కార్తీక్, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి, డిఎస్పీలు శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రేపటిలోగా ఎన్నికలలో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలు సమర్పించాలి

### ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్





*నల్లగొండ జిల్లా బ్యూరో*

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్‌లు, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు, అకౌంటింగ్ టీమ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోటీ చేసిన అభ్యర్థుల ప్రతిరోజు నిర్వహిం చిన అకౌంట్స్ రిజిస్టర్లు, క్యాష్ రిజిస్టర్లు, బ్యాంక్ రిజిస్టర్లు, సమగ్ర వివరాలను నియోజకవర్గాల వారిగా సమీక్షించి ఎన్నికలలో వ్యయ ఖర్చుల రీకన్సలేషన్‌పై అవగాహన కలిగించారు. ఫ్రోఫార్మాలలో నింపే విధానాన్ని సహాయ వ్యయ పర్యవేక్షకులు, అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. ఎందుకంటే ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్‌లో ఎన్కోర్ ద్వారా సంబంధిత డాటాను నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు, అకౌంటింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన విధులలో

# ప్రతి అధికారి బాధ్యతయుతంగా పని చేయాలి

### ప్రజాపాలన నియోజవర్గ స్థాయి సన్నాహాక సమావేశంలో ప్రత్యేక అధికారి జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన విధులలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలి అని మునుగోడు నియోజకవర్గం ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని స్థానిక సత్య ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన మునుగోడు నియోజకవర్గ స్థాయి అధికారుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుండి జనవరి 6 వరకు సాగనున్న ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో బాగంగా ప్రతి గ్రామ సభలో సీఎం సందేశాన్ని చదివి వినిపించాలని అధికారులని కోరారు. ప్రతి 100 కుటుంబాలను ఒక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజా పాలనాలో వచ్చిన ప్రతి దరఖాస్తును తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహిళల కోసం ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నరు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తు దారులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా విధులలో పాల్గొనాలి అని కోరారు ఎవరికి మినయింపు లేదన్నారు. ముందే ధరఖాస్తు పూరించికొని తెచ్చిన దరఖాస్తులను మరోసారి పునపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ మండల కేంద్రం నుండి రిపోర్ట్ చేయాలన్నారు. ప్రతి అధికారి ప్రణాళిక ప్రకారం బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఒక మంచి కార్యక్రమంలో భాగస్వామ్య లము అవుతున్నాయని పని చేయాలన్నారు. అందరి సమిష్టితో పని చేయాలన్నారు. ఆశమాశిగా ఏదో చేస్తునినామంటే చేస్తున్నాం అంటే కుదరదు అని అధికారులను హెచ్చరించారు. ప్రతి దరఖాస్తుకు యూనిక్ ఐడి క్రియేట్ అవుతుంది అన్నారు. ప్రజా ప్రతినిధులు సహకారంతో పని చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కోవల్లనారు. ప్రతి దరఖాస్తు దారుడు నుండి ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ జిరాక్స్ కాఫీ ప్రతులను తీసుకోవాలి అన్నారు. ప్రతి దరఖాస్తును కంప్యూటర్ రైజ్ చేయాల్నారు. ప్రతి రోజూ మండల రిపోర్ట్ జిల్లా కార్యాలయానికి పమోయించలన్నరు. వీధి నిర్వాణలో ఎక్కడ కూడా తప్పు జరగకూడదు అన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి ఎప్పటికప్పుడు ప్రజలకు న్యాయం జరుగుతుందంటే దాని వలన అధికారులకు మంచి గుర్తింపు వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ప్రత్యేక అధికారి ఎల్లయ్య, చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాధరావు, మునుగోడు మండల అభివృద్ధి అధికారి అర్.భాస్కర్, చండూర్ ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ మర్రిగూడ ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, నాంపల్లి ఎంపీడీవో శేషు, నారాయణపురం ఎంపీడీవో రాములు మునుగోడు డిప్యూటీ తహాసిల్దార్ నేలపట్ల నరేష్, మునుగోడు మండల పంచాయతీ అధికారి కుంభం సుమలత రెడ్డి, వివిధ మండలాల అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### గత ఐదు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా

# విఆర్ఏలకు జీతాలు లేక ఇబ్బందులు

### విఆర్ఏ హక్కుల సాధన సమితి

### రాష్ట్ర కో-చైర్మన్ లక్ష్మల్ల నరసింహ మోర్య...





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః గత ఐదు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలకు జీతాలు లేక ఇబ్బందులు పడతున్నామని రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏల పరిస్థితి దారుణ మని హక్కుల సాధన సమితి రాష్ట్ర కో-చైర్మన్ లక్ష్మల్ల నరిసింహ అన్నారు. బుధ వారం హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల ఏడు మండలాల వీఆర్ఏలు, నేరేడుచర్ల, హుజూర్‌నగర్ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వార్డు ఆఫీసర్లతో కలిసి బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం జూలై నెలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విఆర్ఏలని రెగ్యులర్ చేసి వివిధ శాఖలలోకి ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేశారు. రెగ్యులరైజ్ అయిన విఆర్ఏలకు ఎంప్లాయ్ ఐడి నేటి వరకు జారీ చేయలేదని, ఎంప్లాయ్ ఐడి లేకపోవడంతో గత ఐదు నెలల నుండి వేతనాలు లేక వీఆర్ఏలు ఆర్థిక ఇబ్బందుల వల్ల సతమత మవుతున్నారని, రాష్ట్రంలో అక్కడక్కడ కుటుంబ పోషణ చేసుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి రాక ముందు వీఆర్ఏలు ఎక్కడ చూసినా కూడా వారికి పూర్తి మద్దతు ప్రకటించి మేము అధికారంలోకి రాగానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని వీఆర్ఏల నేతలు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రెవెన్యూ డివిజనల్ అధ్యక్షులు చింత మల్ల కోటయ్య, జనరల్ సెక్రెటరీ నాగు, ఏడు మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# గుండాల మండల వాసికి సేవా రత్న అవార్డు

గుండాల, మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గుడ్ వే ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గుండాల మండలం తురకల శాపురం గ్రామస్తుడు జువ్వాజి మహేందర్ కు రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో సేవ రత్న అవార్డు అందజేశారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు షణ్ముఖరావు మంగమ్మలచే మేమంటు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాజి మహేందర్ మాట్లాడుతూ నేను దివ్యాంగుడనై దివ్యాంగుల కోసం చేస్తున్న సేవలను గుర్తించి సంస్థ నాకు సేవ రత్న అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని ఇక ముందు కూడా దివ్యాంగులకు అందుబాటులో ఉండి మరింత సేవలందిస్తానని అన్నారు.



# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

### కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కో-ఆర్డినేటర్, కొండ రాజు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా 28-12-2023వ తేదిన చేపట్టడం జరుగుతుందన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో ఉన్న ప్రజలందరూ వారి వారి గ్రామ పంచాయతీ దగ్గర ప్రభుత్వం అమలు చేయబోయే ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరినారు. ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా కుల మతాలు పార్టీ లు చూడకుండా అర్హులైన వారందరికీ ఈ పథకాలు ఒత్తింప చేయడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు అందజేయాలనేదే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ రామ్ మడుగు నవీన్ చారి,నాయకులు మాచర్ల అనిల్, అక్కినేపల్లి నరేష్, ముస్లిం మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, కొండా వెంకన్న, ఎస్ కే హుసేన్, నలబాల సంతోష్, టౌన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి సిద్ధిక్, ఎస్కే ఉమీర్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు సమస్యలు నా దృష్టికి తేవాలి

### పార్టీలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్





నడిగూడేం,మేజర్‌న్యూస్:ప్రజా ప్రతినిధులు గ్రామాల సమస్యలు దృష్టికి తేవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు.బుధవారం నడిగూడేం మండల పరిషత్ కార్యాలయం లో మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధు బాబు అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశం లో ఆమే పాల్గొని మాట్లాడారు.మండల అధికారులు నీతి నిజాయితీతో పని చేయాలని ప్రజల సమస్యలపై అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని కోరారు.అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు.సర్వ సభ్య సమావేశానికి అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.సమ్యలను పార్టీలకు ఆతీతంగా సమస్యలను పరిష్కరిస్తానన్నారు.ఈ సంధర్బంగా పాలక వర్గం ఆధ్వర్యం లో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు,వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ ఇమామ్,ఎంపిఓ లింగా రెడ్డి ఉన్నారు.

**బస్సు సౌకర్యాం కల్పించాలని వినతి..,**,నడిగూడేం మండల సర్వ సభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పద్మావతి కి నడిగూడేం కు బస్సు సౌకర్యం కల్పించాలని మండల ప్రెస్ క్లబ్ అద్యక్షులు దున్న శ్రీనివాస్ ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేసారు.మహిళలు ఉచిత బస్సు ప్రయాణం వినియోగించుకోలేక పోతున్నారని, కళాశాలవిద్యార్థులు కళాశాలకు వెళ్ళ లేక పోతున్నారని కొదాడ నుండి కేశావాపురం ,కోదాడ నుండి వయా నడిగూడేం నాయకన్ గూడేం మీదుగా ఖమ్మం కు, నడిగూడేం నుండి సూర్యపేట జిల్లా కేంద్రానికి బస్సులు వేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు అఫ్జల్,వీరాంజనేయులు,అబ్రహం,లింగయ్య,ఉపేందర్, రాంబాబు,రఫీ,వెంకటేశ్వర్లు,సందీప్,లక్ష్మణ్ ఉన్నారు.

**గ్రామ సభల షెడ్యూల్..** మండలం లో నేటి నుండి జనవరి 2వరకు జరిగే ప్రజా పాలన గ్రామ సభల షెడ్యూల్‌ను మండల అధికారులు జారీ చేసారు.ఈ28న రత్నవరం, వల్లాపురం,తెల్లబల్లి,రామాపురం,ఈకే పేట,29న రత్నవరం, సిరిపురం, శ్రీరంగాపురం,30న నారాయణపురం,కరివిరాల, కేశవాపురం, జనవరి2న నడిగూడెం, వేణుగోపాలపురం, బృందావనపురం,చాకిరాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# క్రైస్తవులకు దుస్తుల పంపిణీ





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుంచి క్రైస్తవులకు మంజూరైన దస్తులను పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో బాప్టిస్ట్ చర్చి ఆవరణలో పంపిణీ చేశారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ, క్రిస్మస్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మోజెస్, స్వరూప, దీపిక, ప్రవళిక, సునీత, విజయ, శ్రీకాంత్, మేరాబీ, దిలీప్ పాల్గొన్నారు.

# మల్లెల ఆదినారాయణ కుటుంబానికి పరామర్శ

### ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన మల్లెల ఆదినారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే పద్మావతి బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆదినారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. నంబూరి సూర్యం, కనగాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.





అధికారులు వెంటనే 113 సర్వే నెంబర్

# భూమిని సమగ్ర సర్వే నిర్వహించాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బడుగు మాణిక్యం, సుర్కంటి వెంకటరెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 113 సర్వే నెంబర్‌లో ఉన్న ఎనిమిది ఎకరాల ఐదు గుంటల భూమిని వెంటనే అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని చౌటుప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకట రెడ్డి, అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం తమ పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. 113 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయిందని అట్టి భూమిని సమగ్ర సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని ఫిర్యాదుదారుడి మేరకు అధికారులు అట్టి భూమి సర్వే చేయడానికి వచ్చి నామ మాత్రం హద్దులు మాత్రమే చూసిపోవడం ఏందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్మించిన గోట్ అండ్ షిఫ్ట్ యార్డ్ కోసం 20 గుంటల భూమి నిర్మించామని అధికారులు చెబుతున్నారని, అది కేవలం 6 గుంటల భూమిలో మాత్రమే నిర్మాణం జరిగిందని తెలియజేశారు. మిగతా 14 గుంటల భూమిని అధికారులు చూపించాలని డిమాండ్ చేశారు. మొత్తం 113 సర్వే నెంబర్ లో ఉన్న 8 ఎకరాల ఐదు గంటల ప్రభుత్వ భూమిలో గోట్ అండ్ షిఫ్ట్ యార్డ్ సర్వే చేస్తేనే అసలు గుట్టు వీడుతోందని అన్నారు. ఇట్టి ప్రభుత్వ భూమిలో కచ్చితంగా ఎకరం పైచిలుకు భూమి స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాదారుల గుప్పెట్లో ఉన్నదని దానిని వెంటనే అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి అట్టి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అవసరాలకు కాపాడాల్సిందిగా కోరారు. చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీలో పనిచేసే జర్నలిస్టులకు ఇప్పటికీ గత ప్రభుత్వం ప్లాట్లు కేటాయించలేదని ఇలాంటి ప్రభుత్వ భూమిలో ప్లాట్లు కేటాయిస్తే బాగుంటుందని తెలియజేశారు.

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని ఈనెల 28న జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని మండల కేంద్రాలు, పట్టణ కేంద్రాలలో పార్టీ మండల,పట్టణ అధ్యక్షులంతా పార్టీ జెండాను ఎగురవేయాలని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎంతోమంది మహానుభావులు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యంగా ఉంచిందని, నిరంతరం పేదలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 28న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఆర్డిఓ జగన్నాధ రావు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఆర్డీవో జగన్నాథరావు తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల 113, 114 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమి



అన్యాక్రాంతం పై యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, ఇటీవల ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డిఓ సమక్షంలో 113,114లో గల ప్రభుత్వ భూమికి సంబంధించి హద్దులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 10 రోజుల తర్వాత పూర్తి సర్వే నిర్వహిస్తామని దానికి సంబంధించిన అట్టి సర్వే నెంబర్‌లో హద్దు ప్రాంతంలో ఉన్నటువంటి భూమి యజమానులకు సర్వేకు సంబంధించి నోటీసులు పంపిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా సర్వేనెంబర్ 175, లోని మూడున్నర ఎకరాల భూదాన్ భూమిని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న 174వ సర్వే నెంబర్‌లో ఉన్న భూదాన భూమి ఒక ఎకరానికి సంబంధించిన భూమిపై కూడా సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలియజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములను గుర్తించి కంచెలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతామని తెలియజేశారు. ఈ సర్వే కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ జె.వెంకటయ్య, మండల సర్వేయర్ మురళీధరన్, ఆర్ఐ సుధాకర్, ఫిర్యాదుదారుడు తొర్పునూరి రవి గౌడ్, మాజీ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి, జనసేన మున్సిపల్ పార్టీ అధ్యక్షులు తొర్పునూరి లింగస్వామి గౌడ్, భీఆర్ఎస్ నాయకులు తొర్పునూరి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగు శ్రీనివాస్ గౌడ్, బొంగు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతేక పూజలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: అయోధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి అక్షంతలు ప్రతి గ్రామాలలో పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీశ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో శేషం నరసింహ చార్యులు , శేషం జనాన్మోహనాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చామల మహేంధర్ రెడ్డి, జమ్ము రమేష్, పాక యాదయ్య , దండ అశోక్ రెడ్డి, మందారు శంకర్, నోముల జనార్ధన్, గుండా నాగయ్య, కాపుగంటి శేఖర్, కుక్కడపు సందీస్, చాడ శ్యాంసుందర్ రెడ్డి, కోమ్ము ఉదయ్, తులా వెంకటేశ్వర్లు, రూపాని కృష్ణమూర్తి, భాస్కర్ రెడ్డి, బీమనపోయిన రామకృష్ణ, చామల రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

ప్రభుత్వ భూమికి సంబంధించి

# హద్దులను పర్యవేక్షించినందుకు ఆర్డిఓకు కృతజ్ఞతలు

## యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల 113, 114 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం పై యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, ఇటీవల ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ జగన్నాధ రావు 113,114లో గల ప్రభుత్వ భూమికి సంబంధించి హద్దులను పర్యవేక్షించినందుకు తొర్పునూరి రవి గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 రోజుల తర్వాత ఆర్డిఓ పూర్తి సర్వే నిర్వహిస్తామని దానికి సంబంధించిన అట్టి సర్వే నెంబర్ లో హద్దు ప్రాంతంలో ఉన్నటువంటి భూమి యజమానులకు సర్వేకు సంబంధించి నోటీసులు పంపిస్తామని తెలియజేశార న్నారు. ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ కార్యా కళాపాలకు ఉపయోగించేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : వేముల వీరేశం

## అధికారులు ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశం



నకిరేకల్, మేజర్‌న్యూస్ : ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనుంది. ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో, పట్టణాలలో సభలు ఏర్పాటు చేయనున్నారు. అందులో భాగంగా బుధవారం నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస్ రడ్డి ఫంక్షన్ హల్‌లో ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు ప్రజా పాలన కార్యక్రమం గురించి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గోని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఏర్పాటు చేసిన రెండి గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. మిగిలిన గ్యారెంటీలను సంబందించి నేటి నుండి ప్రతీ గ్రామంలో, పట్టణాలలో ధరఖాస్తులను తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలు గ్యారెంటీ పథకాలకోసం ధరఖాస్తు చేసుకునే సమయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరు సహాయం చేయాలన్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారమన్నారు. ప్రతీ ఇంటికి ఒక ధరఖాస్తు ఫారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరఖాస్తు ఫారంను నింపి ఆధార్ కార్డు, మరియు రెషన్ కార్డులను జత చేసి అధికారులకు ఇచ్చి రసీధు తీసుకోవాలన్నారు. ఈ ప్రతీష్టాత్మకమైన కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు విజయవంతం చేయాలని కోరురు. నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ ఆరు గ్యారెంటీ పథకాల కొరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పేదలైన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ కమీషనర్ బాలాజీ, ఎంపీడిఓలతో పాటు నకిరేకల్‌నియోజకవర్గంలోని అన్ని మండలలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మండల స్థాయి అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్స్ వివిధ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన పలువురు కాంగ్రెస్ నాయకులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచులు జిల్లా నాయకులు బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ రామన్నపేట మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి సర్పంచులు గూడూరు శివశాంత్ రెడ్డి తుమ్మల వెంకటరెడ్డి సోలిపురం సాగర్ రెడ్డి జిల్లా నాయకులు కొమిరెల్లి సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ కీసర్ల సత్తిరెడ్డి వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

***వలిగొండ :*** మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేశిరెడ్డి వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు బుంగమట్ల మచ్చగిరి, యూత్ అధ్యక్షులు నిమ్మల కృష్ణ,దేశి రెడ్డి కమలాకర్ రెడ్డి కేశబోయిన శంకరయ్య, కేశబోయిన నరసింహ, దేశిరెడ్డి వెంకట్ రెడ్డి, కందుల బాలేశ్వర్, బుంగపట్ల రాము, కేశబోయిన వెంకటయ్య, బుంగమట్ల సురేష్, నిమ్మల వెంకటయ్య, శ్యామల సారయ్య, నారి శ్రీనివాస్, నిమ్మల ఆంజనేయులు, కనకబోయిన దర్శన్, గోపి నాయక్ పాల్గొన్నారు.

సూర్య



### పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ సౌజన్యంతో

# హోలియ దాసరి సంఘానికి బోరు మోటర్ ఏర్పాటు



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని రాఘువాపుర్ గ్రామంలో హోలియా దాసరి సంఘానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ తన సొంత నిధుల ద్వారా బోరు వేపించి అదేవిధంగా దానికి మోటర్ ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి ఉంటుందని తెలిపారు. అనంతరం హోలియా దాసరి సంఘం సభ్యులు తమ సంఘానికి సహాయం చేసినందుకు శ్యామ్ గౌడ్‌ను శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి ఆంగమయ్య గౌడ్, రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, టంటం యాదగిరి, సిద్దగోని శ్రీకాంత్, నాలపట్ల పాండు, కృష్ణచారి, శ్రీరాములు, శ్రీనివాస్, సురేష్, శివ, లాలయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలి

### సిపిఎం పార్టీ హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్: హుజూర్‌నగర్ మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశం నూకల లక్ష్మి నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోషనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం హుజూర్‌నగర్ పట్టణముకు వచ్చి వెళ్తుంటారని వారికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత 20 సంవత్సరాల క్రితం అప్పుడే పల్లెలకు బస్సు సౌకర్యాలు బాగా ఉన్నాయని హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలకు కోదాడ డిపో వారు బస్సులు నడిపారని నేడు పూర్తిగా బస్సుల రాకపోకలను ఎత్తి వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథ కం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించటం హర్షనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిపిఎం పార్టీ తరపున అభినందనలు తెలయజేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆటో కార్మికులు నష్టపోతున్నందున వారికి కూడా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి అవకాశాలు చూపించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, చందాల భిక్షం, సిద్దిల వెంకటయ్య, నెట్టే వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా పండుగలు నిర్వహించాలి

మునగాల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా మండల వ్యాప్తంగా జెండా పండుగలు నిర్వహించాలని మునగాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల కొప్పుల జైపాల్ రెడ్డి ఒక ప్రకటన లో కోరారు. నేటి నుండి జరిగే ప్రజా పాలన లో ఆరు గ్యారంటీ ల కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని కోరారు.

# వాసవీ క్లబ్ 40 సిమెంట్ బెంచీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 40 సిమెంట్ బెంచీలను వాసవి క్లబ్ భాధ్యుడు ఇమ్మడి సతీష్‌బాబు ఇంటి ఆవరణలో ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించారు. ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ బెంచీలు ఏర్పాటు చేస్తున్న వాసవీ క్లబ్ సేవలను కొనియాడారు. దాతలు నీలా సత్యనారాయణ, ఇమ్మడి సతీష్ బాబులను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, పార సీతయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, సేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, పబ్బా గీత, యాదా రాణి, ఓరుగంటి రమాదేవి, జగిని ప్రసాద్, చల్లా లక్ష్మీనారాయణ, రంగా కోటి, సాయి, శ్రీకాంత్, నరేందర్, బండారు శ్రీనివాసరావు, వెంపటి వెంకటేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ పాల్గొన్నారు.

# సమాజ సేవలో విరివిగా పాల్గొనాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో విరివిగా పల్గొనాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అదనపు భవనములను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షర్లను, అదనపు భవన నిర్మాణానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పరిపాలన కొనసాగించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన పోయిందని అన్నారు. ఉద్యోగస్తులకు పెన్షనర్లకు సక్రమంగా జీతాలు చెల్లించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల రక్షణకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కొండగడప గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శామిశెట్టి రమేష్ తల్లి అంతమ్మ మరణించడంతో ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. లెంకల యాదయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సమావేశంలో డిసిసి ప్రెసిడెంట్ అండెం సంజీవరెడ్డి, చెవిటి వెంకన్న, వంగాల సత్యనారాయణ, జి. రామచంద్రు, బి. వెంకటయ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కె. మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో

# గాంధీ విగ్రహావిష్కరణ



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : దేశ స్వాతంత్రం కొరకు అసువులు బాసిన అనేకమంది మహనాయుల జీవిత చరిత్రలను నేటితరం విద్యార్థులకు అవగాహన కలిగించేలా ఉపాధ్యాయులు బోధించాలని వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి ఉపాధ్యాకులకు సూచించారు. బుధవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ పాథమిక పాఠశాల ఆవరణలో వాసవి, క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. నిరుపేద విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధికి వాసవి క్లబ్ సహకారం అందిస్తుందన్నారు. పాఠశాల వవిద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ చైర్‌లను అందజేస్తామన్నారు. అలాగే పదవ తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులకు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు రూ. 2 వేలు, క్లబ్ ఆధ్వర్యంలో సిల్వర్ కాయిన్‌లు ప్రోత్సాహంగా అందిస్తామని ప్రకటించారు. గాంధీజీ విగ్రహావిష్కరణ అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐపిసి గరిణె అరుణకుమారి, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నీల యాదయ్య మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేముల



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షులు నీల యాదయ్య ఆకస్మత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామానికి విచ్చేసి నీల యాదయ్య మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల ఓదార్చి, ఎమ్మెల్యే వేముల వీరేశం 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గంగుల వెంకటరాజా రెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణయ్య గౌడ్, పున్న జగన్మోహన్, ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్ర రావు, ఎండి రెహన్, గోదాసు పృథ్వీరాజ్, నిధానపల్లి గ్రామ సర్పంచ్ గుత్తా నర్సింహ్మారెడ్డి, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చిల్లర కైలాసం, నాయకులు రామని రమేష్, ఎండి అక్రమ్, కూనూరు కృష్ణ గౌడ్, సాల్వేరు లింగం పాల్గొన్నారు. సిపిఎం నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు జెల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బోడ్డుపల్లి వేంటేశం, వైస్ ఎంపిపి ఉపేందర్, కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయ భాస్కర్, నీల యాదయ్య మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

# నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషన్ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని దరఖాస్తుల స్వీకరణ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని, ప్రతి వార్డులో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటర్ 1లో 6 గ్యారెంటీ పథకాలకు , కౌంటర్ 2 లో జనరల్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజులలో దరఖాస్తులను స్వీకరించడం జరగదని అన్నారు. ఇట్టి కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః తుర్కపల్లి మండల కేంద్రంలో కూరెళ్ళ వినోద్ స్వామి గృహంలో పెండెం శ్రీనివాస్, శుక్లాం చార్యులు, గురుస్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ శ్రీ అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి అనంతరం పడిపూజను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తుర్కపల్లి ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పారం నాగ, బ్రహ్మం, రాచర్ల నాగరాజు, దొమ్మాట భాస్కర్, ప్రత్తిపాటి ఆనంద్, బోయిని కుమార్, జూపల్లి గణేష్, కూరెళ్ళ సందీప్ చారి, కట్కూరి రాజు, మణికంఠ, వంగాల ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో అయ్యప్ప స్వామి





దేవాలయంలో మండల పూజా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి మేలుకొలుపు గణపతి హోమం, శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామికి 108 లీటర్ల ఆవుపాలతో స్వామివారికి పాలాభిషేకం, సర్వాభిషేకలు, సాయంకాలం మహా మండల పడిపూజ, అయ్యప్ప స్వామి భజనలతో శరణు ఘోషతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షుడు మెరుగు గోపాల్ యాదవ్, రాపోలు రామచంద్రం, గురు స్వాములు రేపాక జగన్, తండ వెంకటేష్, దోంత సుదర్శన్, ఎన్నం శివకుమార్, రచ్చ రామకృష్ణ, శెట్టి శ్రీనివాస్, తండ నాగేష్, కీర్తి సంజీవ, కొట్టం కరుణాకర్, నల్ల నాగేష్, అంకం మురళి, పగిడిమర్రి రాజశేఖర్, ఆడెపు అరవింద్, కాటేపల్లి వెంకటేష్, రామేశ్వర్, భాను, వీరేష్, అంకం వినోద్, సాయి గ్యార సందీప్, చేరాల లింగస్వామి, శెట్టి మణిశంకర్, శివకుమార్, మనీష్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో అయ్యప్ప మాలదారులకు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. కంచర శీను ఆధ్వర్యంలో భజన బృందం అయ్యప్ప స్వామి పాటలతో అలరించారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలతో పాటు 18 మెట్ల పడినీ వెలిగించి ప్రత్యేక పూజలు అయ్యప్ప స్వాములు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజ్ గౌడ్, మునుగోడు గ్రామ ఉపసర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, ఎస్ఎంసి చైర్మన్లు పందుల పాపయ్య, పందుల లింగస్వామి, అయ్యప్ప స్వాములు యాదగిరి, పోలే వెంకన్న, పందుల అశోక్, ఏర్పుల నాగేష్, పందుల రాజేష్, పందుల సుధాకర్, అర్చకులు శ్రీనివాస్ ఆచారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు మండల కేంద్రంలోనీ అత్యంత వైభవంగా బుధవారం



అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవం నిర్వహించారు. ఈ మహా పడి పూజ కార్యక్రమానికి టియుడబ్ల్యూజె జిల్లా సహాయ కార్యదర్శి పోలగోని లక్ష్మీకాంత్ హాజరై తన వంతు సహాయంగా రూ.3016/- అయ్యప్ప స్వాముల బృందానికి అందజేసినారు. అనంతరం స్వాముల బృందం విరాళం అందజేసిన లక్ష్మీకాంత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాములు పోల వెంకటేశ్వర్లు పందుల రాజేష్ పందుల శ్రీను మునుగోడు ఉపసర్పంచ్ పందుల పవిత్ర శ్రీను ముద్దుల రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ బొడ్డు నాగరాజ్ గౌడ్,సిర్గమల్ల హరిబాబు, సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్



ఉదయం గణపతి హెూమం అష్టాదశ కలశ పూజ నవాభిషేకాలు వస్త్ర అలంకరణ పూలాభిషేకం మనిషి సంహారం, సుదర్శన హెూమం పూర్ణాహుతి సమర్పయామి పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేష్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు సెక్రెటరీ దిడ్డి సత్యం ట్రెజరర్ శ్యాంఘటాని ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ చీకటి మల్ల రాములు మంచుకొండ వినోద్ అయ్యప్ప సేవకుడు కొడిత్యాల నాగరాజు ఉపేష్ చారి ఎకోజి ఈరోజు పూలదాతగా తన్నీరు శీను కుటుంబ సభ్యులు పడిపూజ దాతలుగా అల్లే సీతారాములు & సన్స్, అల్లే బాలలింగం & సన్స్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మండలం ముగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది.

# గంజాయి డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని దురాజ్ పల్లి శివారులోని ప్రతిష్ట కాలేజ్ లో పోలీసుల బృందంతో సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేదం పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డైల్ గురించి, సోషల్ మీడియా ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఆట, పాటల ద్వారా కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సాయి శంకర్, వెంకట్‌రెడ్డి, ప్రతిష్ట కాలేజ్ ప్రిన్సిపల్ రాజ్ కుమార ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య పాల్గొన్నారు.

# స్వామివారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : 5వ రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీ స్వామి వారు ఆలయ మాడవీధుల్లో శ్రీ వటపత్ర సాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలంకార సేవలో కార్యనిర్వహణాధికారి, అనువంశిక ధర్మ కర్త, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి, సిబ్బంది, మతపర సిబ్బంది పాల్గొన్నారు.

***వటపత్రశాయి అలంకార సేవ విశిష్టత***

శ్రియ పతి శ్రీమన్నారాయణనుని అనంత సౌందర్య స్వరూపములు ఈ వటపత్ర సాయి అలంకారంలో దర్శించవచ్చును. ప్రళయ కాలములో పరమాత్మ బాలము కుందుడిగా మర్రి ఆకుపై పాల కడలిలో పవళించిన తీరు ఎంతో అపూర్వమై ఉన్నది. సచ్చిదానందమూర్తి శంఖ, చక్ర, గదా, పద్మములు ధరించి దివ్యమైన పదనారవిందుముతోనూ దర్శింపచేయుచు, పాదారవిందమును, ముఖారవిందముతో నిలిపిన బాలముకుందుని దర్శనము సర్వవిధ పాప క్షయము సర్వ సృష్టికి మూలతత్వము అయిన వటపత్ర సాయిని ఆలినిలైయాయ్ అని గోదాదేవి తన దివ్య పాశురములలో స్తుతించి తీరు ఎంతో విశేషమై ఉన్నది. సాయంకాలము స్వామివారు పరమపద నాధుడు (వైకుంఠనాధుడు) భక్తులకు దర్శనం. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 32,13,626.

# ప్రజా పాలన విజయవంతం చేయండి

## మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని 48 వార్డులలో ఎనిమిది రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతివార్డుకు ఒక టీం లీడర్, ఆశా వర్కర్, అంగన్వాడి, ఆర్పిలతోపాటు మున్సిపల్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తు ఫారాలు మున్సిపల్ సిబ్బంది ద్వారా 48 వార్డులలో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీలలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్ని గ్యారెంటీలకు ఒకటే దరఖాస్తు ఉంటుందని దరఖాస్తులను నింపేటప్పుడు నీటుగా తప్పులు లేకుండా రాయాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద 25 వందల రూపాయలు, ఐదువందలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పెన్షన్లు ,వంటి ఐదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డుల కోసం ప్రత్యేకంగా వైట్ పేపర్ పై దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు తమ సిబ్బంది సహకరిస్తారని చెప్పారు. వారం రోజులలో దరఖాస్తు చేసుకోని వారి కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# నీల యాదయ్య మృతదేహాన్ని సందర్శించిన టిడిపి రాష్ట్ర నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి టిడిపి మండల అధ్యక్షులు నీల యాదయ్య గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి అయిలయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ యాతకుల అంజయ్య, నీల యాదయ్య మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి నక్క రామ్ భనేష్, పార్లమెంట్ కార్యదర్శి లింగాల యాదయ్య, చిట్యాల మండల అధ్యక్షులు కొంపల్లి అశోక్, రైతు నాయకులు పిశాటి మాధవ రెడ్డి, మామిడి పద్మారెడ్డి, టి.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, నాయకులు పోచబోయిన నరసింహా, నార్కెట్‌పల్లి మండల అధ్యక్షులు శివరాం ప్రసాద్, నకిరేకల్ మండల అధ్యక్షులు అంతటి రాములు,అరురి సత్తయ్య, చింత రాజు, లక్ష్మణ్, రాపోలు బలరాములు, ఉప్పల ప్రభాకర్,దిండుగాల రాములు, గోసిక చక్రపాణి, తెలుగుదేశం పార్టీ మండల బి.సి సెల్ అధ్యక్షులు పున్న వెంకటేశం, గంజి వీరయ్య,గాదె జానీ, పోచబోయిన మల్లేశం, మహేందర్, కర్రె మల్లేశం, తడక కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో వక్తల పిలుపు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా యాత్ర

నల్లగొండ జిల్లా బ్యూరో





కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పట్టణ ప్రాంత కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌బిఐ ఎజిఎం అలేముద్దిన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబాలకు భరోసా కల్పిస్తామని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి, నరేంద్ర మోదీ సంకల్పం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత సంకల్ప యాత్రర మొదలు పెట్టారని తెలిపారు. పీఎం జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, పీఎం కిసాన్, పీఎం అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన తదితర పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక, జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్‌రావు, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్, జిల్లా డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వేణుగోపాల్, హెచ్‌పిసిఎల్ మేనేజర్ మధు, మోప్మా ప్రాజెక్టు అధికారి కరుణాకర్, వికసిత్ భాతర్ కో ఆర్డినేటర్లు శ్రీదేవి రెడ్డి, చంద్రశేఖర్ వివిధ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి పథకాల పై ప్రచురించిన బ్రోకర్లు విడుదల చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్య శిబిరంతో పాటు ఉచిత గ్యాస్ కనెక్షన్, సామాజిక భీమా పథకాల జారీ చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆధార్ వివరాలు సవరణ కోసం సెంటర్ పెట్టారు. కార్యక్రమంలో వివిధ పథకాలతో లబ్దిపొందిన పలువురు తమ అనుభవాలు పంచుకున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకమును సద్వినియోగం చేసుకోవాలి

## కన్నెకంటి వెంకటేశ్వర చారి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.ఎం విశ్వకర్మ పథ కం స్వయం ఉపాధికి పెద్ద భరోసా అని, బిజెపి జిల్లా నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరా చారి అన్నారు. ఈ పథకాన్ని 18 రకాల కుల వృత్తులు, చేతివృత్తులు చేసుకునేవారు ఈ పథకానికి అర్హులైన వారు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు కావలసిన డాక్యు మెంట్స్ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫ్యామిలీ ఆధార్ కార్డ్స్,రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్‌తో మీ దగ్గరలోని సిఎస్‌సి సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులని గుర్తించి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆయన అన్నారు. వీరికి ఐడి కార్డులు ఇస్తారని ఏ గ్యారెంటీ లేకుండా లోన్ ఇస్తారని, ఈ శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయలు శిక్షణ పొందిన వారికి అంటే మీరు ఏ పని నేర్చుకుంటారో ఆ వస్తువులు పనిముట్లు కొనుక్కోవడానికి 15 వేల రూపాయలు కిట్ ఉచితంగా ఇవ్వబడుతుందని, 3 లక్షల లోన్ రెండు విడతలుగా అతి తక్కువ వడ్డీకే అంటే 50 పైసల కంటే తక్కువ వడ్డీకే ఇస్తారని, ముందుగా1 లక్ష రూపాయలు ఇస్తారని, మీరు ఆ లక్ష రూపాయలతో సక్సెస్ ఫుల్‌గా వ్యాపారం చేస్తే మిగిలిన రెండు లక్షల రూపాయలు ఇస్తారని, కన్నెకంటి వెంకటేశ్వర చారి తెలిపారు.

# విద్యార్థుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎస్ఎఫ్ఐ

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన ప్రశ్నించే గొంతుక అని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యవిధానాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తుందని ఆయన అన్నారు. ప్రవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ విద్యలో కాషాయికరణ పులిమి లౌకికత్వన్ని, శాస్త్రీయ ఆలోచనలని దెబ్బతిస్తుందని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను చిన్నచూపు చూసిందని, ఆయన విమర్శించారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు ఈ నెల 28,29,30 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు,వనం రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మేకల జలేందర్, మండల నాయకులు పుట్టల ఉదయ్, కంబాలపల్లి సాయి కుమార్, మేకల శివ, శివ పాల్గొన్నారు.

# నేడు ఆరు గ్యారెంటీ పథకాలు ప్రారంభించడానికి వస్తున్న ఎమ్మెల్యే

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి బి.శేఖర్ రెడ్డి తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాల గురించి, ప్రజా పాలన కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన దరఖాస్తులు ప్రభుత్వ పని దినాలలో స్వీకరిస్తారని అంతేకాకుండా ఆరు గ్యారెంటీ పథకాలుకు అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు అదేవిధంగా నేడు నాతాళ్లగూడెం గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఆరు గ్యారెంటీ పథకాలు ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని నాతాళ్లగూడెం అక్కంపల్లి సంగెం దాసిరెడ్డిగూడెం, వర్కట్‌పల్లి మాందాపురం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అభయ హస్తం పథకం అవగాహన సదస్సులో చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల, మేజర్‌న్యూస్ : బుధవారం చిట్యాల మున్సిపాలిటీలో కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకం అమలుకు ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీలలో భాగంగా అభయస్థం ద్వారా ప్రవేశపెట్టి పథకంలో పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యంగా విటిపై ప్రజలు అపోహల గురిగాకుండా అధికారులను సంప్రదించి అభయాస్తం పథకమును దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి, ఉప తహసిల్దార్ రాగ్య నాయక్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ,బెల్లి సత్తయ్య, జడల పూలమ్మ, రేముడాల లింగస్వామి, పందిరి గీత, జిట్ట పద్మ,సిలువేరు మౌనిక,జమడ్ల జయమ్మ,కో ఆప్షన్ నెంబర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చర్ల వినతి పత్రం

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః బుధవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆఫీసులో ఓ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చర్ల సమస్యల గురించి కాంట్రాక్టు లెక్చరర్ల మాదిరిగానే మేము కూడా పనిచేస్తున్నప్పటికీ 72 పీరియడ్లకు మాత్రమే సీలింగ్ చేయడం ద్వారా వేతనాలలో మాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రతి విద్యా సంవత్సరం కేవలం 6 నుంచి 7 నెలలు మాత్రమే వేతనాలను పొందుతాన్నామని, ప్రస్తుతం మాకు 280 మాత్రమే పొందుతున్నామని, ఈ పిరియడ్ విధానాన్ని ఎత్తివేసి మాకు 12 నెలల వేతనం తో కూడిన కన్సోలిటెడ్ శాలరీని వర్తింపజేయాలని జీతాలు పెంచమని, గత ప్రభుత్వాన్ని వేడుకున్న ఫలితం లేదు, గత ప్రభుత్వం మమ్ములను విస్మరించడం జరిగిందని, పేరుకు మాత్రమే గెస్ట్ అధ్యాపకులమని, మాతో పాటు కళాశాలలో పనిచేసే రెగ్యులర్ కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల అందరితోపాటు ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్తి దినము కళాశాలలో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభ్యున్నతికి పాటుపడతామని, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు పరీక్షిస్తా ఉన్నామని, టి పి సి సి తెలంగాణ ప్రదేష్ కమిటీ మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా 42 వేల రూపాయలతో కూడిన 12 నెలల వేతనాన్ని మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 450 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ ఫ్యాకల్టీ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారికి వినతి పత్రం అందజేశారు. తాను స్పందిస్తూ మీ యొక్క సమస్యలను దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఇట్టి వినతిపై శాసనసభ్యులు సమస్యల గురించి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, పుష్పగిరి సురేష్, లీలావతి పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీలను సమర్థవంతంగా అమలయ్యే విధంగా చూడాలి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలయ్యే విధంగా చూడాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పివైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 6 గ్యారెంటీల పథకంపై మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 28 తేదీ నుండి వచ్చే నెల ఆరో తేదీ వరకు అన్నిగ్రామాలలో గ్రామ సభను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను గ్రామ సభల ద్వారా తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాలనిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మానే ఉమాదేవి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# అయ్యప్ప మాలదారులకు అన్నదానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమం లో భాగంగా బుధవారం అయ్యప్ప మాలదారులకు బొబ్బల సోని-రాజశేఖర్ రెడ్డి దంపతులు,బందారపు నిషాన్ ముఖర్జీ గౌడ్, పాలకూర్ల రమేష్ గౌడ్, ఎండి అమీర్, రాజపేట శివ చారి, అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడమా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, చేవగోని మహేష్ గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి,పొల్దాస్ రాజేష్, చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వీరేశంను కలిసిన నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీలో నాలుగవ వార్డు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఓబిసి మండల అధ్యక్షులు జంపాల వెంకన్న ఆధ్వర్యంలో దాదాపు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. అనంతరము శాసనసభ్యులు వేముల వీరేశంతో నాలుగో వార్డ్ సమస్యలు వివరించడం జరిగింది. సమస్యలు విని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రాబోయే రోజుల్లో వార్డు అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్ రెడ్డి,రావుల మల్లారెడ్డి, రావుల బొంబాయి మల్లారెడ్డి, రావుల దామోదర్ రెడ్డి, జక్కలి లింగస్వామి, జిట్టా రమేష్, కర్రె కుమార్, గురుజా అశోక్ చింతల లక్ష్మమ్మ, గోలి లలిత, శిరీష, మహేశ్వరి, అంజమ్మ, తదితరుల పాల్గొన్నారు.

# అమరవాది రాజయ్యకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : సిపిఐ ఎం సానుభూతిపరులు అమరవాది రాజయ్య (72) అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో బుధవారం నాడు అమరవాది రాజయ్య మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం సానుభూతిపరుడుగా, గ్రామ సేవకుడిగా స్వీపర్‌గా సేవలందించిన రాజయ్య మరణం విచారకరమని అన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజయ్యకు ఒక కుమారు డు, నలుగురు కుమార్తెలు కలరు. అనంతరం రాజయ్య అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు బూరుగు విజయ కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, కొంపెల్లి రమేష్, గుత్తా లక్ష్మీనరసింహారెడ్డి, సిరిపంగియాదయ్య, అమరవాది నరసింహ, అలివేలు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే మోడీ లక్ష్యం

## యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బుధవారం భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ కార్యక్రమం స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారంను వీక్షించి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ పి.వి.శ్యామ్‌సుందర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడి గ్రామస్తులకు కేంద్ర నుంచి ప్రజలు లబ్ధి పొందే ప్రభుత్వ పథకాలు ఉజ్వల గ్యాస్, ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ నిధి, ముద్రలోన్స్ లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, సర్పంచ్ తంగళ్ళపల్లి కల్పన, ఎంపీటీసీ కంచి లలిత జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బుగ్గ దేవేందర్, మండల కార్యదర్శి తోటకూర అశోక్, చిలువేరు మహేష్ గ్రామ వార్డ్ నెంబర్ శ్రీకాంత్, విలేజ్ సెక్రటరీ సంతోష్, మంగు నరసింహ రావు ప్రజలు రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా యాదాద్రి జిల్లా వ్యాప్తంగా రోజువారీగా పది మండల కేంద్రాలలో పి.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వి శ్యామ్ సుందర్ రావు సహకారంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఉచిత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కావున దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతి వృత్తుల వారు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. కేంద్రం నుంచి ప్రజలు లబ్ధి పొందే అన్ని పథకాలను ప్రతి ఇంటి ఇంటికి చేరేలా పి.ఆర్.ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో

# ప్రజా పాలనను విజయవంతం చేయాలి

## ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా పాలనను విజయవంతం చేయాలి అని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులకు ప్రజా ప్రతినిధులకు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రతి పేదవారికి న్యాయం జరగాలని ఉద్దేశంతో 5 గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు విధులలో అలసత్వం ప్రదర్శించే రాదన్నారు. ఈ ప్రజా పాలనలో అర్హులైన పేద వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తు దారునికి తప్పనిసరిగా విధిగా రశీదు ఇవ్వాలనీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి, మండల అభివృద్ధి అధికారి ఆర్ భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ భాస్కర్, ఐసీడీఎస్ సిడిపిఒ కవిత, మండల పంచాయతి అధికారి కుంభం సుమలత, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

## 'ప్రజాపాలన' కార్యక్రమంపై ఆఫీసర్లతో విప్ బీర్ల ఐలయ్య రివ్యూ




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఉదయం పలు వార్డుల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ముందుగా బిసి కాలనీలోని సబ్ స్టేషన్ సందర్శించారు. అక్కడి ఏఈతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో పెద్ద మోరి వల్ల ప్రజలకు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశాలు ఇచ్చారు. బీసీ కాలనీలో ఉన్న పార్క్‌ని పరిశీలించారు. అక్కడ పలు పనులు నాణ్యతగా లేవని గమనించి, ఆ పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ లూస్ వైర్లు, ట్రాన్‌ఫార్మర్స్ మరమ్మతులు, ప్రజల కోరిక మేరకు పెద్దమోరి క్లిన్ చేయాలని, ప్రజలందరు ప్రజల పాలన గ్రామ సభల్లో పాల్గొనాని తెలిపారు. అర్హులైన వారందరు ఆరు గ్యారెంటీలకు అర్జిపెట్టుకోవలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య గారు తెలిపారు.

***'ప్రజాపాలన' కార్యక్రమంపై ఆఫీసర్లతో విప్ బీర్ల ఐలయ్య రివ్యూ***

ప్రజాపాలన గ్రామసభ పై అవగాహన కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 'ప్రజాపాలన' కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. 'ప్రజాపాలన' ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించి ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు నుండి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ఆదేశించారు. గుట్ట పట్టణంలోని 4,5,6,11 వార్డుల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పర్యటించారు. డ్రైనేజీ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. మాజీ ఎంపీటీసీ సీస కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, పట్టణ, మండల అధ్యక్షులు బందారపు బిక్షపతి, కానుగు బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ

హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ లో మున్సిపాలిటీ కమిషనర్ కె.వీరారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగినది. ప్రజా పాలన 6 గ్యారంటీల మీద దరఖాస్తులు ఏ విధంగా చేసుకోవాలో కమిషనర్ వీరారెడ్డి తెలియపరిచారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 6 -1 - 2024 వరకు ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అందులో భాగంగా గ్రామ వార్డు సభలో ప్రజలు సమర్పించాల్సిన దరఖాస్తు ఫారాన్ని ప్రభుత్వం ఏ రుసుము లేకుండా ఇవ్వడం జరుగుతుంది. మాట ఇచ్చినట్టుగానే ప్రమాణస్వీకారం రోజునే అభయ హస్తం 6 గ్యారంటీల ఫైల్ పై తొలి సంతకాని చేసి తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. ఆరోగ్యశ్రీ 10 లక్షల వైద్య సహాయం చేసి చరిత్ర సృష్టించారు. మిగిలిన గ్యారంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజా పాలన. ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన వారు అందరి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించుదురు. కావున ఈ అవకాశాన్ని అందరు వినిగించుకోవాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో అధికారులు. హాలియా మున్సిపాలిటీ కౌన్సిలర్. రాజకీయ నాయకులు.. ప్రజలు. యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కుంభంకు శుభాకాంక్షలు తెలిపిన కొండల్ రెడ్డి



బీబీనగర్, మేజర్,న్యూస్ః భువనగిరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపొందిన కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని మండలంలోని భట్టుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రామసాని కొండల్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జర్నలిస్ట్ రామసాని నివాస్ రెడ్డి ఉన్నారు.

# చిరుధాన్యాల ఉపయోగాలు ఉత్పత్తుల పై మూడు రోజుల శిక్షణ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గడ్డిపల్లిలో కృషి విజ్ఞాన కేంద్రం షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన మహిళలకు నిర్వహించిన చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారిపై 3 రోజుల శిక్షణ ప్రారంభించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి చిరుధాన్యాల ఉపయోగాలు ప్రముఖ్యత తెలియజేసి, వాటితో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానంలో రాగుల, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో చేసుకొనదగు బేకరి ప్రాక్టికల్ సెషన్ నిర్వహించినట్టు తెలిపారు. కేవికే ఇంచార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ డి. నరేష్ మాట్లాడుతూ బేకరి ఉత్పత్తులను తయారు చేసుకొని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఉపాధి కల్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు ఏ.ఆదర్శ్‌లతో పాటు సూర్యాపేట, మిర్యాలగూడ, నేరేడుచర్ల, కల్మల్ చెర్వు గ్రామాల నుంచి 25 మంది యువతులు పాల్గొన్నారు.

# శ్రీకళారెడ్డిని కలిసిన పందిరి నాగిరెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన శ్రీకళారెడ్డి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని జోన్‌పూర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. రత్నవరంలో ఉన్న శ్రీకళారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బాబు నాయక్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

# రియల్ రాబందుల గుప్పెట్లో చౌటుప్పల్ ప్రభుత్వ భూమి



## కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి రియల్ వ్యాపారి గుప్పిట్లో...

## ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం చౌటుప్పల్ ఊర చెరువులో

## ఇలాంటి రాబందుల వల్ల జర్నలిస్టులకు సైతం చౌటుప్పల్ మున్సిపాలిటీలో 100 గజాల స్థలం కలగానే మిగిలిపోతుంది

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ కార్యాలయాలు చౌటుప్పల్ ఊర చెరువులో ఉంటే. ప్రజలకు పూర్తిగా వెసులుబాటుగా ఉండే ప్రభుత్వ భూమిలో మాత్రం బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాగా వేయడం విడ్డూరం. వివరాల్లోకి వెళితే చౌటుప్పల్ పురపాలక పరిధిలోని సర్వేనెంబర్ 113లో 8 ఎకరాల 5 గంటల భూమి ఉన్నది. అందులో నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి 6 ఎకరాల 25 గుంటల భూమిని గత ప్రభుత్వం వారికి కేటాయించింది. మిగిలిన ఒక ఎకరం 20 గుంటల భూమిలో 20 గుంటల భూమిని గొట్ అండ్ షిఫ్ట్ యార్డుకు ప్రభుత్వం కేటాయించింది. ఇది ఆరు గుంటల భూమిలో మాత్రమే అధికారులు నిర్మించడం విశేషం. గోట్ అండ్ షిప్ యాడ్‌కు కేటాయించిన 20 గుంటలలో ఆరు గుంటలు తీసివేయగా మిగిలిన ఒక ఎకరం 20 గుంటల భూమిలో ఒక ఎకరం 14 గుంటల భూమి కలదు. ఇట్టి భూమిని వెలుగులోకి తీయాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం అధికారులు ఇట్టి భూమి సర్వేకు వచ్చి నామమాత్రం హద్దులు చూసుకుని వెళ్లడం విశేషం. అసలు ఈ మిగిలిన ప్రభుత్వ భూమి కొంతమంది రియల్ రాబందుల గుప్పిట్లో ఉన్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరంటకుండా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి రాబందుల వల్ల ప్రభుత్వ భూమి కనుమరుగైపోతుంది. చౌటుప్పల్‌లో ప్రభుత్వ గుర్తింపు ఉండి ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిజాన్ని నమ్ముకొని బ్రతుకుతున్న పాత్రికేయులకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 100 గజాల స్థలం ఇలాంటి రాబందుల వల్ల ఇప్పటికీ కలగానే మిగిలిపోతుంది. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సొంతింటి కల నెరవేరుస్తాం. పేద లబ్ధిదారుల చేతిలో తాళం చెవి పెడతాం. నేరుగా వెళ్లి గృహ ప్రవేశం చేసుకోవడమే నని చెప్పిన గత ప్రభుత్వం సైతం ఇలాంటి ప్రభుత్వ భూమిని కాజేస్తున్న భూ బకాసురులపై చర్యలు తీసుకోలేదు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఇలాంటి భూ బకాసురులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు. నూతనంగా ఎన్నికైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పలు పాత్రికేయుల సమావేశంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూమిని కాపాడుతామని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 113 సర్వే నెంబర్‌లో సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల స్పెషల్ ఆఫీసర్ దేవ్ సింగ్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మండల స్పెషల్ ఆఫీసర్ దేవ్ సింగ్ అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణ పోచంపల్లి పట్టణంలోని 13 వార్డులలో డిసెంబర్ 28 నుండి జనవరి 06 వరకు వార్డు సభలు నిర్వహించి నిర్దేశించిన దరకాస్తు ఫారం లను లబ్ధిదారులకు ఇవ్వడం, వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అట్టి దరఖాస్తు ఫారాలను షెడ్యూల్లో పొందుపరిచిన 8 రోజులలో ఒక రోజు వార్డ్ లలో జరిగే వార్డు సభలలో టీం లీడర్‌గా నియమించ బడిన అధికారి మరియు సిబ్బందికి అందించి రశీదు పొందాలి అని తెలిపారు. గౌరవ కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ఇట్టి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.నరసింహా రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన వార్డు సభలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, వార్డ్ జనాభాకు తగిన విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటర్లను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించడం, ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేసి ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సంబంధిత దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచటం జరుగుతుందని ,ప్రతిరోజు టీం సభ్యులు వార్డులోనే ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారు అనే విషయాన్ని వార్డులోని ప్రజలందరికీ మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలకు తెలియజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాత్క లింగ స్వామి, కౌన్సిల్ సభ్యులు కర్నాటి రవీంధర్, దేవరాయ కుమర్, కో-అప్షన్ సభ్యులు నుస్రథ్ సుల్తానా షరీఫ్ మరియు ప్రజా పాలన టీం లీడర్ల, మునిసిపల్ ఏఈ, వార్డు అధికారులు, ఆర్పిలు, అంగన్‌వాడి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకోవాలి

## సిపిఐ బోల్గూరి నరసింహ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణంలో పట్టా భూముల పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్గూరి నరసింహ మండల కార్యదర్శి చాపల శ్రీనులు డిమాండ్ చేశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఈ మేరకు డిప్యూటీ తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. చౌటుప్పల్ రోడ్డులోని సర్వే నెంబర్ 336, 37 సర్వే నెంబర్లలో పట్టా పేరుతో ప్రభుత్వ భూమిని ఆక్రమించడంతో పాటు పలు ఫిర్యాదులున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు దౌర్జన్యంగా యదేచ్చగా పనులు చేస్తున్నారని తెలిపారు. మునుగోడు పెద్దవాగు ఆనుకొని ఉన్న ఈ సర్వే నెంబర్ల లో వెంచర్ల నెలకొల్పి లక్షల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. భారీ వరదలు, కుంభ వృష్టి వర్షాలు కురిసినప్పుడు ఈ ప్రాంతం పూర్తిగా వర్దలతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని దీని కారణంగా ప్రజల ప్రాణాలు ,ఆస్తి నష్టం పెద్ద ఎత్తున సంభవించే ప్రమాదం ఉందని దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు 336 337 సర్వే నెంబర్లలో నాలా కన్వెన్షన్‌గాని డిటిసిపి అనుమతులను ఇవ్వవద్దని కోరారు. పెద్దవాగు హద్దులను గుర్తించి దానికి సంబంధించిన బఫర్ జోన్ కూడా తేల్చాలని కోరారు ఫిర్యాదు ఇచ్చిన వారిలో మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, బీసీ సంఘం జిల్లా నాయకులు కైలాస్, మండల కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.